

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 14 మే 2025 పేజీలు 8


## కొత్త మండలాల ఏర్పాటుపై

# ప్రభుత్వం మొండి వైఖరి

- ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మర్చిపోయిన పాలకులు ప్రజాప్రతినిధులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో కొత్త మండలాల ఏర్పాటు విషయం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఇప్పటికీ తేల్చడం లేదు . గతంలో రాష్ట్రంలోని 16 జిల్లాల్లో కొత్తగా 32 మండలాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 67 జీవో జారీ చేసింది. ప్రధానంగా నారాయణపేట జిల్లాలో దామరగిద్ద , గార్లపాడు, కోటకొండ గ్రామల ప్రజలు ఇప్పటికీ నిరాశగా ఎదురుస్తున్నారు. కొత్తగా మండలాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల్లో రిలే నిరాహార దీక్షల చేపట్టిన ఫలితం లేకపోయింది. కోటకొండా మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోటకొండ మండల సాధన సమితి "అన్ని పార్టీల ప్రాతినిథ్యంతో ఏర్పాటై 2023 మే 10వ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు 55 రోజులపాటుగా కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రియల్ దీక్షల కొనసాగించేశారు. కొడంగల్ నియోజక వర్గంలో కొత్తపల్లి గుండుమల్ మండలాలుగా ఏర్పాటు ప్రకటించడంతో జిల్లా నుంచి ప్రతిపాదించిన కొత్త మండలాల ఏర్పాటుపై ప్రజల్లో మరోసారి చర్చ మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి దామరగిద్ద , గర్లపాడు, కోటకొండ మండల కేంద్రాలుగా కొత్త మండలాలు ఏర్పాటు చేయాలన్న ప్రధాన డిమాండ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం మూడింటికి మొండిచేయి చూపించారు. మూడు గ్రామాలను మండలాలు ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి ప్రజా సంఘాలు వినతులు వెళ్లాయి . అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లా నుంచి అధికారులు ప్రతిపాదనలు పంపించారు . నారాయణపేట నియోజకవర్గంలోని కొత్త మండలాలుగా ఏర్పాటు చేయవచ్చని ప్రతిపాదనలు వెళ్లాయి . అధికారులు ఈ మండలాల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించారు. అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు అమలు కాలేదు . ప్రభుత్వ మారడంతో ఆ ప్రతిపాదనలు దస్త్రాల్లో మగ్గుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మండలాల జాబితాలో ఈ మూడింటికి ఎర్పాటు చేయలేక పోవడం స్థానికులు ఆందోళన చెందుతున్నారు నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో కోటకొండ , గార్లపాడ్ , కాన్ కుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసిన పరిస్థితి ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పైనే గడుస్తుంది కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని 3 రోజులుగా జిల్లా కేంద్రంలోనీ

మిగతా 2లో

## రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

- పంట పంటకు 45 రోజుల వ్యత్యాసంతో జీలుగను ఉపయోగించడంతోపాటు పంట మార్పిడి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు సేంద్రీయ వ్యవసాయం చేస్తూ భావి తరాలకు భూమిని కాపాడు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి మంగళవారం నాగవరం రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూసారం తగ్గిపోయిందని, ప్రతి సంవత్సరం డి. ఏ.పి., యూరియా వంటి రసాయనిక ఎరువులు వాడుతూ పోతే అనతి కాలంలోనే భూమి నిస్సత్తువగా మారిపోయి భావితరాలకు పంటలు రాకుండా చవటనేలగా మారిపోతుందన్నారు. భావితరాలకు సైతం భూమి ఉపయోగపడి పంటలు పండాలంటే సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. పంట వేసే 45 రోజుల ముందు జీలుగా పచ్చ రొట్ట పెసర జనుము వంటి పంటలు సాగు చేసి వాటిని భూమిలో దుక్కడం వల్ల మంచి సేంద్రియ ఎరువుగా మారుతుందని తెలిపారు. దీనితో పాటు పశువుల ఎరువు వాడటం వల్ల అధికదిగుబడి రావటమే కాకుండా భూమి సారవంతంగా మారుతుందన్నారు. జిల్లాలో జీలుగ విత్తనాలు 1010 క్వింటాలు సరఫరా అయ్యాయని,

మిగతా 2లో

## రెంటు కష్టాలతో రైతులు ఇక్కట్లు

- ఒకే రోజు 20 సార్లు కరెంటు కట్టు.. మోటర్లు పట్
- అధికారులను నిలదీస్తున్న రైతులు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూరు గ్రామంలో కరెంటు సరిగా రాక కరెంటు కష్టాలలో రైతులము ఇబ్బంది పడుతున్నామని సిపూర్ గ్రామ రైతులు మంగళవారం రోజు కల్వాల్ సబ్ స్టేషన్ లో అధికారులను నిలదీశారు. సోమవారం రోజు కరెంటు పది నిమిషాలు కూడా సరిగా నిలువ లేక, కరెంటు 20 సార్లు పోయి పోయి రావడంతో సిపూరు గ్రామంలో మోటర్లు ఖాళీ, పైపులైన్లు పగిలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిపూర్ గ్రామంలో యాసంగి వరి పంటలు ముగియడంతో, మరియు ఇప్పుడున్న చెరుకు మునగ తోట్లు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు తెలియజేశారు. నర్వ మండల కేంద్రంలో మొత్తం మూడు సబ్ స్టేషన్లు ఉన్న, మిగతా రెండు సబ్ స్టేషన్ లో కరెంటు యధావిధిగా కొనసాగుతున్న, కల్వల్ సబ్టేషన్లో కరెంటు సరిగా సరఫరా అవ్వట్లేదని రైతులు మండిపడ్డారు. కరెంటు ఎందు గురించి సరిగా ఇవ్వట్లేదని లైన్మెన్ ను, ఆపరేటర్లను రైతులు అడిగితే, కరెంటు లైన్ ల కింద చెట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని సాకులు చెప్పుతూ కాలం వెలదీస్తున్నారని రైతులు తెలిపారు. విద్యుత్ అధికారులకు

మిగతా 2లో

## ఇందిరా సౌర గిరి జల వికాస పథకంతో ఆదర్శ రైతులుగా ఎదగాలి

- అడవిని కాపాడే చెంచులు పండ్ల మొక్కలను కాపాడి ఆర్థికంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మే నెల 18వ తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించిన పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్, సమీక్ష సమావేశం నిర్వహించారు సంబంధిత శాఖ అధికారులతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్, సమీక్ష నిర్వహిస్తూ ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడుతూ నాణ్యమైన పండ్ల మొక్కలను రైతుల పొలాల్లో నాటాలని దానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు హెలిపాడ్, సభాస్థలిని, రహదారిని సిద్ధం చేయాలని, విద్యుత్ అధికారులు ఏలాంటి విద్యుత్ అసౌకర్యం రాకుండా చూసుకోవాలని, రెడ్కో అధికారులు వెంటనే సౌరఫలకాలను ఏర్పాటు చేసి బోరు పంపులను ఏర్పాటు చేయాలని మే15 తారీకు లోపు సంబంధిత శాఖల పనులన్నీటీని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం చెంచుల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం 12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాలలో 2.10 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చనున్నట్లు వివరించారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రథమంగా మాచారం గ్రామంలో ప్రారంభించనున్నట్లు,గ్రామంలోని 50 ఎకరాలలో 27మంది చెంచు రైతులకు ప్రభుత్వమే బోరు వేయించి, సౌర పంపు సెట్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటి రైతులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా భూగర్భ జల శాఖ

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
14 మే 2025

## ప్రభుత్వం మొండి వైఖరి

(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోటకొండ గ్రామ ప్రజలది మాత్రమే కాదు చుట్టుపక్కల 15, 20 గ్రామ ప్రజలందరి ఆకాంక్షా గతంలో మండల సాధన ఉద్యమంలో జిల్లా కాంగ్రెసు నాయకులు అందరూ ఏదో రూపంలో కొత్త మండల ఏర్పాటు దీక్షలోనూ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మండలం గా ఏర్పాటు చేయించే బాధ్యత మాది అని వారు హామీ కూడా ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కి పదే పదే గుర్తు చేస్తూ వస్తున్నారు. వారు మండలం ఏర్పాటు అవుతుందని చెప్తూ వస్తున్నారే తప్ప స్పష్టమైన హామీ లేదనేది స్పష్టంగా అర్థం అయితున్నదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నారాయణపేట నియోజకవర్గంలోని ఈ మూడు గ్రామాలు కోటకొండ , గార్లపాడ్ ,కాన్ కుర్తి పరిస్థితి ఏంటి ? సుదీర్ఘంగా పోరాటం చేసింది ఫలితం శూన్యమేనా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

## రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

మరో రెండు వేల క్వింటాళ్ల విత్తనాలు పంపించాల్సిందిగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఆన్లైన్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ సాగు, తెగుళ్ళ నివారణ పై సలహాలు, సూచనలు ఇస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. భారతదేశంలో ఆయిల్‌పామ్‌కు చాలా డిమాండు ఉందని, రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ఆలోచించాలని సూచించారు. పంట చేతికి వచ్చే వరకు రైతులకు అంతరపంట సహాయం కింద ఎకరాకు 4 వేల రూపాయలు సహాయం చేస్తుందన్నారు. ఆన్లైన్ ద్వారా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుచరిత మాట్లాడుతూ ఆకుపచ్చ వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతంగా మారటంతో పాటు అధిక దిగుబడి, పంట తెగుళ్లు తగ్గుతాయని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ జీలుగా పచ్చ రొట్ట విత్తనాలు పిఎసిఎస్ కేంద్రాలలో ఇస్తారని వాటిని పొలాల్లో పండించి పూత దశలో రోటోవేటర్ ద్వారా దున్నటం వల్ల మట్టిలో కలిసిపోయి నేల సారవంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతము జిల్లాకు ఒక వెయ్యి పది క్వింటాలు విత్తనాలు వచ్చాయని త్వరలోనే మరిన్ని క్వింటాళ్లు వస్తాయని ప్రతి రైతు పచ్చరొట్ట, పెసర, జీలుగా పంటలు తప్పనిసరిగా సాగు చేయాలని తెలిపారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రెంటు కష్టాలతో రైతులు ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నిసార్లు ఫోన్ చేసినా, ఫోను తీయట్లేదని రైతులను చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. ఇలాగే కరెంటు పోయి పోయి వస్తే చెరుకు మరియు మునగ తోటలు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు గమనించి రైతులను దృష్టిలో ఉంచుకొని సరైన వేళలో కరెంటు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపూర్ గ్రామ చెరుకు మరియు మునగ తోట రైతులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి భరోసా - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు మంగళవారం తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అమరచింత పట్టణానికి చెందిన వేంకటేశ్వరికి రూ. 17,500, మక్తల్ మండలం సామన్ పల్లి గ్రామానికి చెందిన అనిల్ కు రూ. 18,500, చిన గోప్లాపూర్ కొండా రెడ్డికి రూ. 16,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి శ్రీనివాస్, ఒబ్లేష్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

### - ఇళ్లల్లోకి చేరుతున్న డ్రైనేజీ నీరు - పట్టించుకోని అధికారులు - రోగాల బారిన పడుతున్న జనం





**మల్దకల్ మేజర్ న్యూస్:** పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. రోడ్లు విధుల్లో మురికి నీరు నిలిచి అపరి శుభ్రంగా తయారయ్యాయి. మండలంలో ఆయా గ్రామాలలో డ్రైనేజీ మురికి నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా జనం రోగాల బారిన పడుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అడవి రావుల చెరువు, ఉలిగేపల్లి గ్రామాలలో ముఖ్యంగా పారిశుద్ధ్యం లోపించింది. దీనికి తోడు చిన్నపాటి వర్షం వచ్చిన ఇక్కడ పడితే అక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలిచి అపరిశుభ్రత నేల కొంటుంది. కొన్ని గ్రామాలలో చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలతో కుప్పలుగా పేర్కొని పోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో దోమల బెడత ఎక్కువైంది. గ్రామపంచాయతీలలో తగినంత వారి సిబ్బంది లేక వేతనాలు చెల్లించకపోవడంతో వారు పిచికారి చేయడం లేదు. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పారిశుద్ధ్యం లోపించి ఆర్డబ్ల్యూఎస్ తమ పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది సమనయ్య లోపంతో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపడం లేదు. అధికారులు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు అన్నారోగానికి గురవుతున్నారు. మలేరియా నివారణ కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు స్వచ్ఛ కార్యక్రమాలు, ఆరోగ్యమైన కార్యక్రమంలో అధికారులు ఫోటోలకే పరిమితమై అయ్యారన్న విమర్శలు వస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ వేగవంతం చేయాలి : కలెక్టర్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమా వేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంపై ఎం.ఎస్.ఓలు, ఎం.పి.డి.ఓ.లు, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినవి ఎన్ని బేస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తి చేశారు,ఎన్ని నిర్మాణం లో ఉన్నవి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. అప్లికేషన్ లెవెల్ లో ఉన్నవి క్షణంగా పరిశీలించాలని, రేషన్ కార్డులు లేనివి, ఒక కుటుంబానికి ఒకటికంటే ఎక్కువ శాంక్షన్ అయిన వాటిని పరిశీలించి తీసివేయాలని, రెండవ విడత అప్లికేషన్లను జిల్లా ఇన్చార్జి మంత్రి అప్రూవ్ చేసిన వాటిని ప్రొసీడింగ్స్ ఇచ్చి శాంక్షన్ చేస్తామని. వర్షాకాలం రాకముందే ఇంటి నిర్మాణం చేపట్టేలా చూడాలని. గ్రౌండింగ్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. శుక్రవారం వరకు రెడ్ ఫ్లాగ్ ఉన్న అప్లికేషన్లను శుక్రవారంలోపు మళ్ళీ పరిశీలించి అప్రూవల్ కోసం పంపించాలని. ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు డబ్బు సమస్యలు ఉంటే అలాంటి వారికి ఐకెపి లేదా శ్రీనిధి ద్వారా లోన్స్ వచ్చేలా చేయాలని. ఒకవేళ అర్హులైన వారు ఇల్లు కట్టుకునేందుకు నిరాకరిస్తే వారి నుండి లెటర్ ను రాయించి తీసుకుని రద్దు చేయాలని. మెటీరియల్ చార్జెస్, మేస్త్రి కి ఇవ్వవలసిన డబ్బులను కూడా పరిశీలించాలని, ఇసుక పంపిణీ గురించి సంబంధిత తహసీల్దారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులు ఎవరనేది సిగ్రిగేట్ చేసి గుర్తించాలని, అప్లికేషన్ సరిగా ఉంటే సిబిల్ స్కోరు వివరాలను పరిశీలించేందుకు బ్యాంక్ మేనేజర్లకు ఎన్ని అప్లికేషన్లను పంపించారని అడిగి తెలుసుకున్నారు. సిబిల్ స్కోరు కోసం పంపించిన వాటిని బ్యాంకర్లతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకోవాలని. అసలైన లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు ప్రజా ప్రతినిధులకు అప్లికేషన్ల వివరాలను వారితో కలిసి వెరిఫై చేయాలనీ. లబ్ధిదారుల కు లోన్ శాంక్షన్ కొరకు నాన్ ఆపరేటివ్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలని. యాభై వేల యూనిట్ కోసం కొన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి, గ్రౌండింగ్ చేసి అప్రూవల్ కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరా చారి, జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయం ముందు ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పి రావుల గిరిధర్ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ తమ వ్యక్తిగతమైన కారణాలవల్లగాని, కుటుంబ కలహాల వల్లగాని, ఇతరుల చేత బాధించబడినా,మరే కారణాల వల్లగాని బాధితులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో గాని, తమకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలేగాని విధినిర్వహణలలో ఉన్న ప్రభుత్వ అధికారుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా వారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలియజేసారు. మేనమామ, సోదరుడి నుండి ప్రాణహాని ఉందని, తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని కోరుతూ పోలీసులకు సంబంధం లేని విషయంలో, బెదిరించే నెపంతో జంగాలగుట్టకు చెందిన శిరువాటి శంకర్ తన భార్య ముగ్గరు పిల్లలపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను జిల్లా పోలీస్ అధికారి ఉదహరిస్తూ పోలీస్ అధికారులకు సంబంధంలేని విషయంలో, జిల్లా పోలీసు కార్యాలయం ముందు న్యూసెన్స్ చేసినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలియ జేసారు. ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల ముందు, ప్రభుత్వ అధికారుల ముందు ఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ సన్నివేశాన్ని వీడియో చిత్రీకరణ చేసి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని గ్రహించి తమ తమ న్యాయపరమైన సమస్యలను, ఫిర్యాదులను ప్రజలు పోలీసువారి వద్దకు నేరుగా వచ్చి న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని అధికారులకు, వారి విధులకు ఆటంకం కలిగించవద్దని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.

## ఇందిరా సౌర గిరి జల వికాస పథకంతో ఆదర్శ రైతులుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సర్వే చేసి సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరిగిందని, అన్నిటిలోనూ పుష్కలంగా నీరు లభించిందని సెక్రెటరీ ఆనందం వ్యక్తం చేసినారు. పండ్ల మొక్కలు నాటిన తర్వాత అంతర పంటలుగా వేరుశనగ,శనగ, ప్రత్తి, పెబ్బర్లు, మిర్చి లాంటి పంటలు సాగు చేసుకోవచ్చని వివరించారు. గ్రామ చెంచు ప్రజలు తమ సమస్యలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు. పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు,రైతులను వివిధ రకాల పండ్ల తోటలు పెంచే ప్రాంతాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్,తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది పత్రాలు ఉన్న పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజన రైతులకు నీటి సదుపాయం కల్పించేందుకు బోరు బావులు తవ్వించి, సౌర విద్యుత్ ఆధారిత పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం పేరుతో పైలెట్ ప్రాజెక్టను రాష్ట్ర ముఖ్యమంత్రి మే నెల 18వ ప్రారంభించనున్నారు. ఈ పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల భూముల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేసేందుకు అవసరమైన మొక్కల ను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.ఈ పథకం ద్వారా గిరిజన రైతులకు నీటి సదుపాయంతో పాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ వివరించారు. అంతకుముందు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, మాచారం గ్రామంలో చెంచు రైతుల భూములలో కొనసాగుతున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ఏర్పాట్లను, బోరు బావులను, సభా వేదిక, హెలిపాడ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు సమీక్ష సమావేశంలో ఉద్యానవన శాఖ జేడీ బాబు, డీడీ వెంకటేశం,డీటీడీఓ అధికారి ఫిరంగి, డి ఆర్ డి వో పి డి చిన్న ఓబులేసు, డి పి ఓ రామ్మోహన్ రావు,భూగర్భ జల శాఖ ఎడి దివ్య జ్యోతి, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారినీ హేమలత, ఆర్ అండ్ బి అధికారులు జలంధర్ మిషన్ భగీరథ ఈ ఈ సుధాకర్ రెడ్కో, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో చెత్త మరియు ఇతర వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జ్ మండల పంచాయతీ అధికారి పాల్త్యావత్ మహేష్ అన్నారు మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలోని పలు దుకాణాలను, ఫుడ్ స్టాళ్లను, హోటళ్లను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను, రెస్టారెంట్లను మంగళవారం గ్రామ పంచాయతీ శానిటేషన్ అధికారులు తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా టీ గ్లాసులు, ప్లేట్లు, కూరగాయలు, కుళ్లిపోయిన మాంసం మరియు వాటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశా లలో, రోడ్డు పక్కన, కాలువల్లో వేయకూడదని గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనాలలో వెయ్యాలని అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాల యజమానులపై పంచాయతీరాజ్ చట్టం- 2018 ప్రకా రం చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడుననీ నోటీసులు జారీ చేశారు. కార్యక్ర మంలో గ్రామపంచాయతీ శానిటేషన్ అధికారులు శ్రీశైలం, జశ్వంత్, రవి పాల్గొన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి 25వేల విరాళం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ భగత్ సింగ్ తండాలోని నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మంగళవారం ఆలయ నిర్వాహకులకు 25వేల రూపాయల విరాళం అందించారు. ఈనెల 16,17,18,19 తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా ఉప్పల వెంకటేష్ కు భగత్ సింగ్ తండా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్, భగత్ సింగ్ తండా నాయకులు రాజు నాయక్, బాలు నాయక్, హర్యా నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్ తదితరులు ఉన్నారు.

## తుర్కలపల్లిలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మెరెడ్డి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న కళ నెరవేరడంతో ఆనంద వ్యక్తం చేయడం జరిగిందన్నారు, గ్రామంలో దాదాపు పది స్తంభాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ట్రాన్స్ఫారం, 22 స్తంభాలు త్వరలో రానున్నాయని తెలిపారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తున్నట్లు విజేందర్ రెడ్డి పేర్కొన్నారు, ఆయన వెంట రామస్వామి, పరశురాములు, దేవుడు రాముడు, లక్ష్మయ్య భీమయ్య, ఎల్లయ్య, శ్రీపురం రాములు, లైన్మెన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## లారీల కొరత లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

### - అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులకు లారీల ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని త్వరగా వరి కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు చేసి వెంటనే పంపాలని సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తూకాలు చేసిన వెంటనే గోదాములకు పంపాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డిఆర్‌డిపి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ డి ఎం రమేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి నర్సులకు ఘన సన్మానం



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలోనర్సులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య వృత్తిలో వైద్యుల తదుపరి నర్సుల సేవలు శ్లాగనీయమని అన్నారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రతిరోజు 1200 మంది పైగా ఔట్ పేషెంట్లకు వైద్యులు నర్సులు ప్రత్యేక ఆరోగ్య సేవలు నిత్యమందిస్తున్నారని అన్నారు. ప్రతి నెల 480 పైగా గర్భిణీలకు ఆసుపత్రిలో ప్రసవాలు,ఇతర ప్రసవ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర ప్రసవాలు, గుర్తింపబడిన ఆర్థోపెడిక్,సాధారణ, కుటుంబ నియంత్రణ, ఇతర సర్జరీలు ఆపరేషన్లు ప్రతిరోజు చేస్తున్నట్లు తెలిపారు. నర్సులు నర్సింగ్ ఆఫీసర్ల ఆరోగ్య సేవలు రోగులు మరువలేరని,వారి సేవలు ఎంతో అవసరమని అన్నారు. లేబర్ రూమ్ క్యాజువాలిటీ, ఐసీయూ, సర్జికల్, జనరల్, పోస్ట్ ఆపరేటివ్, ఇతర విభాగాల నర్సులను క్లాస్మేట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ రీసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ ఏ.రోహిత్, క్లాస్మేట్ క్లబ్ వైద్యులు డాక్టర్ పి లక్ష్మణ్, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు రామచందర్, నర్సింగ్ ఆఫీసర్లు అమృత, ఎం ఆనంద్,సునీత పుష్పలత, రేవతి, చంద్రకళ, అనసూయ, ఆంజనేయులు, మన్మోహన్ రెడ్డి, సరస్వతి, రాధ, అనిత, చెన్నకేశవులు, అరుణ్, శ్రీనివాస్, మల్లేష్, వినయ్, ఆస్పత్రి హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను గుర్తించి సీజ్ చేయాలనీ, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో రైతులు నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరగకుండా చూడాలని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ముఖ్యమైన ఆధారం వ్యవసాయం అని అలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అని అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పి.డి యాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కర్ణాటక రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి ( డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్) లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో బోధించాలి : ఎంఈఓ రఘునాథ శర్మ



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతిగదిలో బోధన సాగిం చేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రఘునాథ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ బోధన ఉపాధ్యాయులకు రెండో విడతలుగా, ఉర్దూ మీడియం ఎస్జీటీ ఉపాధ్యాయులకు వృత్యాంతర ఐదు రోజుల శిక్షణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు. మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీ వరకు వివిధ అంశాలపై శిక్షణ కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శిక్షణా తరగతులకు వచ్చే ఉపాధ్యాయులకు అవసరమైన సదుపాయాలు కల్పించి రోజూ ఉదయం 9:30 గంటలకు శిక్షణ తరగతులకు ప్రారంభించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలని కోరారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లైఫ్ స్కిల్లింగ్, అవుట్కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, డిఆర్పీలు సురేందర్, రాములు, శ్రీను, నరసింహ, సీఆర్పీలు మల్లేష్, శేఖర్, సాంబశివుడు, మురళి, బాలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల యందు విజయవంతంగా నిర్వహించబడుతున్న 15 రోజుల సమ్మర్ క్యాంప్‌లో మండల పరిదిలోని అన్ని గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చని తేదీ 05/05/2025 నుండి 19/05/2025 వరకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడు తుందని ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు బేసిక్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ మరియు గేమ్స్ పైన అవగాహన శిబిరాలు ఉంటాయని, ఉప్పునుంతల మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనవచ్చని తెలియజేశారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈసమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది.

## జములమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో వెలసిన శ్రీ శ్రీ జమ్ములమ్మ దేవి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు తమ తమ వివాహ వేడుకల, శుభకార్యాలకు సంబంధించిన రోజులను గుర్తింపుగా చేసుకొని జమ్ములమ్మ దేవి ఆలయంలో భక్తులు పూజలను నిర్వహించారు. ఆలయం దగ్గర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వాకిటి రవి, భక్తులు అంజన్ గౌడ్, రవికాంత్, పురుషోత్తం గౌడ్, కేశవులు గౌడ్, రామన్ గౌడ్, గోపాల్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, ఎం. ఎల్లప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా వెప్ సెట్ ఫలితాలలో సత్తా చాటిన అంబటిపల్లి విద్యార్థి

### - సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావాలన్నదే లక్ష్యం
### - జంబుల ప్రణవ్ రెడ్డి (398 ర్యాంక్)



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రవేశ పరీక్షకు నిర్వహించిన తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి మనుమడు ప్రణవ్ రెడ్డి సత్తా చాటుతూ 398 వ ర్యాంకు సాధించాడు. జంబుల జగన్ మోహన్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల కుమారుడైన ప్రణవ్ రెడ్డి ఏడవ తరగతి వరకు కొల్లాపూర్ లో చదివాడు. ఎనిమిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో విద్యాభ్యాసం చేశాడు. తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో ప్రతిభ కనబరుచుతూ ప్రణవ్ రెడ్డి మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల అతని చిన్నాన్న సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. కంప్యూటర్ సైన్స్ చేసి భవిష్యత్తులో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ కావాలన్నదే లక్ష్యమని ప్రణవ్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం లెక్చరర్ల సూచనలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. తెలంగాణ వెప్ సెట్ ఫలితాలలో ప్రతిభావంతుడు ప్రణవ్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## మోజెర్ల ఉద్యాన పాలిటెక్నిక్‌లో రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలు ప్రారంభం

### - రెండు రోజులు కొనసాగనున్న క్రీడలు - ప్రతి ఒక్కరికి ఫిజికల్ ఫిట్నెస్.. మంచి ఆరోగ్యంతోనే భవిష్యత్తు...
### - కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాల వేదికగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్రస్థాయి క్రీడల పోటీలు ప్రారంభమయ్యాయి. మే 13 నుంచి 14 వరకు రెండు రోజులు పాటు జరిగే ఈ రాష్ట్ర అంతర్ కళాశాలలో ఆటల పోటీలలో కరీంనగర్ జిల్లా రామగిరి ఖిల్లా, ఆదిలాబాద్ లోని దస్నాపూర్, నల్గొండలోని గడ్డిపల్లి, కొల్లాపూర్ లోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల టీంలు పాల్గొంటున్నాయి. మానవాళిని కబళిస్తున్న జీవనశైలి వ్యాధులను దీటుగా తట్టుకోవాలంటే నాణ్యమైన ఆహారంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ ముఖ్యం డాక్టర్ పిడిగం సైదయ్య ఈ అంతర్ కళాశాల ఆటలు, పోటీలను ప్రారంభించిన అనంతరం మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ. ప్రస్తుతం మానవాళిని కబళిస్తున్న జీవనశైలి వ్యాధులను దీటుగా తట్టుకోవాలంటే నాణ్యమైన ఆహారంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ ముఖ్యమని చెప్పారు. విద్యార్థులు దైనందిన



జీవితంలో ఆటలు పోటీలను ఒక తప్పనిసరి భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫిజికల్ ఫిట్నెస్ తోనే మానసిక పరిపక్వత పెరిగి పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు బాగా రాణిస్తారని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసం, టీం గా పనిచేయటం, నాయకత్వ లక్షణాలు, ఆలోచన మార్గాల పెంపొందింపు వంటి జీవన వికాస సూత్రాలన్నీ ఫిజికల్ ఫిట్నెస్ తోనే ముడిపడి ఉన్నాయని డాక్టర్ సైదయ్య అన్నారు. యూనివర్సిటీలో అన్ని ఉద్యాన, పాలిటెక్నిక్ కళాశాలలో చదువులతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాతినిధ్యం ఉందని గుర్తు చేశారు. ఉద్యాన చదువులు, రైతులకు సేవ చేసే ఉద్యాన రంగంలో ప్రతి విద్యార్థి, నిపుణులు ఫిట్నెస్తో ఉంటేనే పూర్తిస్థాయిలో పనిచేసేందుకు అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఇందుకుగాను అన్ని కళాశాలలో ఆటలు, పోటీలు, ఫిట్నెస్ కోచ్‌లను, అలాగే కావాల్సిన సౌకర్యాలు వర్సిటీ సమకూరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రామగిరి ఖిల్లా ఉద్యాన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి నవీన్ కుమార్, గడ్డిపల్లి గంట గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ నరేష్ గౌడ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా, కోఆర్డినేటర్ డాక్టర్ జి. విద్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె. భాస్కర్, జే. శ్రీనివాస్, గౌతమి, నవ్య శ్వేత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ మహేష్, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల డిమాండ్లను ఒప్పుకున్న యజమాన్యం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** హమాలి రేట్లు హమాలీ కార్మికులకు కొత్త రేట్లు పెంచాలని గత వారం రోజుల కిందట ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో పలు వ్యాపారులకు సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. సమ్మె నోటీసు వ్యాపారస్తులకు అందజేసి గత వారం రోజులు గడిచింది. దీంతో వ్యాపారస్తులు, యజమానులు, హమాలీ కార్మికుల మధ్య చర్చలు జోరుగా కొనసాగాయి. ఈ చర్చలకు ముఖ్యఅతిథిగా నారాయణపేట జిల్లా ఏఐటియూ సి ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్మికులకు కొత్త రేట్లు పెంచకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన యజమానులను ప్రశ్నించారు. గత పాత రేట్లకే ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్రస్తుతం నిత్యవసర ధరలు మార్కెట్లో అధిక రెట్లు పెరిగాయి అన్నారు. వాటికి అనుగుణంగా కార్మికులకు కొత్త రేట్లు పెంచాలని అంగీకరించడం జరిగింది. ఇట్టి చర్చలపై వ్యాపారస్తులు యజమానులు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అంగీకరించడం జరిగింది. అదేవిధంగా హమాలీ కొత్త రేట్లు పెంచేందుకు యజమానులు ఒప్పుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వపరంగా హమాలి కార్మికులకు గుర్తింపు కార్డులను యుఎస్ఐ కార్డులను, అదేవిధంగా బీమా సౌకర్యం, మృతి చెందిన కార్మికులకు ప్రభుత్వం 10 లక్షలు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో హమాలి సంఘం అధ్యక్షులు నీరటి భాను, ఉపాధ్యక్షులు బాల నరసింహ, నీలి కథలప్ప, సహాయ కార్యదర్శిగా రాము, సలహాదారుడుగా ఎలుక కుర్మయ్య, కమిటీ సభ్యులుగా గోపి మల్లేష్ రాజు,గోవర్ధన్, గోపి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల మేజర్ న్యూస్:** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. గద్వాల మండలం కొత్తపల్లి, రేకులపల్లి గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటిక ప్పుడు నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సేకరించిన ధాన్యంను మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ అజిత్ కుమార్, ఆర్ ఐ రామకృష్ణ, ఏ ఈ ఓ హరీష్ డిపిఎం రామ్ నాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం, సింగారం గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని చౌడేశ్వరి ఆలయం నుంచి భారీ ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని బోనాలతో, కోళ్లతో, గొర్రెలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. ఆలయ పునర్నిర్మాణం తరువాత ప్రతి ఏటా మే నెలలో జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయంతి శ్రీనివాస్ రెడ్డి కాట్రే చింతలప్ప, సిద్దప్ప, ఉషప్ప, అశోక్ కుమార్, జెంగిటి శ్రీనివాస్, బొంబాయి నర్సింహులు, శంకరప్ప, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ఈనెల 15 నుండి 18 వరకు జనగాం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట క్రీడా ప్రాంగణంలో జరిగే 8.వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ 16 సంవత్సరాలలోపు బాల బాలికల నెట్‌బాల్ పోటీలలో పాల్గొనుటకు గాను జోగులాంబ జోన్ లోని మహబూబ్నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, జిల్లా జట్ల తరుపున పాల్గొనుటకు గాను స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలోని నెట్ బాల్ అకాడమీ కి చెందిన 13 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు పట్ల గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పి ఈ టి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ చెరువు కట్ట మీద ఉన్న కట్ట మైసమ్మ తల్లి బోనాలు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ ప్రజలు బోనాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వర్షాలు బాగా పడి ,పంటలు బాగా పండాలని కరువు కటకాల నుండి అందరిని కాపాడాలని భక్తులు అమ్మ వారిని వేడుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం లో బోనాల పండుగ ప్రత్యేకమని,మైసమ్మ తల్లి అందరిని కాపాడమ్మా అని మొక్కులు తిర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## చక్రస్నానంతో ముగిసిన నరసింహ జయంతి ఉత్సవాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** షోడశ బాహు లక్ష్మీ నరసింహ సహిత శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం చక్రస్నానంతో నరసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా ముగియాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నరసింహ స్వామి ఉత్సవ మూర్తిని పల్లకి సేవ నిర్వహించి చక్రస్నానం చేయించారు .అనంతసేన ఆలయ అర్చకులు శ్రీపాద ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కారం తోపాటు ఆధ్యాత్మికత గురించి వివరించి ధర్మ మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు .చిన్నారులకు సెల్ఫోన్ ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు చదువుతోపాటు సంస్కారం నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ చారి అనిల్ దేశాయి రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తదితరులున్నారు.

# నమో ఉగ్ర నారసింహాయా



### - భక్తుల గోవింద నామస్మరణ మధ్య వైభవంగా రథోత్సవం

**మాగనూర్ మేజర్ న్యూస్ :** భక్తుల కొంగుబంగారంగా మాగనూరు క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి అశేష పూజలందుకుంటున్నాడు. స్వామివారి బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటేలా వైభవంగా కొనసాగుతున్నాయి. అనంతరం జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున శ్రీ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి మహా రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి పట్టువస్త్రాలు , ఆభరణాలు, రకరకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి వేదమంత్రో చ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల 30 లకు పచ్చని తోరణాలు పుష్పాలు విద్యుత్ దీపాలతో అలంకరించిన మహా రథోత్సవం వద్దకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో తీసుకువచ్చి రథోత్సవం పై ఉంచి ప్రత్యేక పూజలు, మంగళహారతులు చేశారు. మహారథోత్సవం సందర్భంగా స్వామి వారి ప్రత్యేక అలంకరణతో భక్తులను ఎంతో ఆకట్టుకుంది. వేలాది భక్తుల గోవిందా గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు హరి నామ్మంతో మార్మోగిపోయింది. భారీ జనసంద్రం ,మేళ తాళాల మధ్యన భక్తులు భక్తిశ్రద్ధలతో మహా రథోత్సవానికి ముందుకు లాగారు. భక్తులు తండోపతండాలుగా స్వామివారి తెరును లాగడానికి పోటీపడ్డారు. ఈ రథోత్సవాన్ని తిలగించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తడంతో దేవాలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, వివిధ రాజకీయ నాయకులు ఉత్సవాల్లో పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పాలఉట్లు కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. కొలిచిన భక్తాదులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడు నృసింహస్వామి అని భక్తులు విశ్వసిస్తు కొలుస్తారు.అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పరిసర ప్రాంతాల నుంచే కాక మహారాష్ట్ర,ఆంధ్ర తెలంగాణ , సరిహద్దు కర్ణాటక, నుంచి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలి ఈ ఉత్సవాల్లో పాల్గొన్ని తిలకించారు.

## ప్రపంచ రంగస్థల తెలుగు సాహితీ సంబరాల పట్టాభిషేక మహోత్సవాల్లో యువకవి మొల్కమోళ్ళ బాలకృష్ణ గౌడ్‌కి కళా కిరీటి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రధానం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక మే నెల 10,11 మహాలక్ష్మీ గోపాలస్వామి కళ్యాణ మండపంబిఏలూరు ఉత్తరాంధ్రలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ రంగస్థల సంబరాలు%d%సాహితీ సదస్సులో పాల్గొని పరశురామ ఏకపాత్రాభినయంతో తన ప్రతిభను చాటినందుకు గానూ తన యొక్క నిరంతర రంగస్థల ప్రదర్శనలకు గుర్తింపుగా నారాయణపేట జిల్లా ధన్వాడ గ్రామం నివాసి అయినటువంటి యువకవి, రంగస్థలం నటుడు మొల్కమోళ్ళ బాలకృష్ణ గౌడ్ కి శ్రీశ్రీ కళావేదిక సాహిత్య%d%సాంస్కృతిక సంస్థ అంతర్జాతీయ ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కళారత్న పురస్కార గ్రహీత అభినవ శ్రీకృష్ణదేవరాయలు కత్తిమండ ప్రతాప్(సీఈఓ) పూలమాల, శాలువా, మెమెంటో, కిరీటంతో ఘనంగా సన్మానించి కళాకిరీటి జాతీయ పురస్కారంను ప్రధానం చేసి అభినందించారు. ఈ యొక్క సాహిత్య,సాంస్కృతిక ప్రభంజనంలో పలు వరల్డ్ రికార్డుల నమోదులో భాగస్వామ్యమయినందుకు సంతోషిస్తూఇంతటి బృహత్తరమైనటువంటి సాంస్కృతిక క్రతువులో కవిత గానంతో పాటుగా ఏకపాత్రాభినయ ప్రదర్శన చేసినందుకు మొల్కమ్.క్రిష్ణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది సాహిత్య కారులకు ఎంతో గర్వకారణమని ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాల్లో ప్రతిభను చాటడం ప్రశంసనీయమని ధన్వాడ గ్రామంలోని మేధావులు,తెలుగు భాషా పండితులు, కవులు, సాహిత్యాభిమానులు కొనియాడారు.

# వేసవి క్రికెట్-శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### - ఉమ్మడిమహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ కార్యదర్శి, ఉపాధ్యక్షులు రాజశేఖర్,సురేష్




**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఏబిసి మైదానంలో నెలరోజుల పాటు నిర్వహించనున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యం.రాజశేఖర్,ఉపాధ్యక్షులు సురేష్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఈ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని క్రికెట్ రంగంలో రాణించాలని వారు కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలకుశిక్షణ ఇన్స్ట్రక్టర్లుగా మొహమ్మద్ మోసిన్, సతీష్‌లు ఉంటారని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలన్న సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రికెట్ రంగంలో నిష్టా తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో యువకులుతమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణ కోసం రావడం అభినందనీయమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని వారు అన్నారు. సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రతి జిల్లా నుంచిఈ నెల15 న నాగర్ కర్నూల్ జిల్లా అండర్ 19 అండర్ 23 జట్లను ఎంపిక చేసి లీగ్ మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఐదు జిల్లాలలోని జట్ల నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు కోసం ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందే క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా జిల్లెల్ల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు నియమితులయ్యారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే జిల్లెల్ల రాములు ను శాలువతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా జిల్లెల్ల రాములు మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ, ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని జిల్లెల్ల రాములు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, గోరటి శ్రీనివాసులు, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్ ఖాన్, దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరీశ్వర్ రెడ్డి, రవి, భాస్కర్, చంద్ర కాంత్, పడకండి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అఖిలభారత యువజన సమైక్య ఈనెల15 నుండి 18 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరగనున్న 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఎన్జీవో భవనంలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు, ఈ మహాసభకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి వేలాదిగా డెలికేషన్స్, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి, జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి పరశురాం, తుమ్మల శివుడు, బుల్లెద్దుల శ్రీనివాస్, తప్పటి కిరణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, ఆయా బ్యాంకుల అధికారులు మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెరిఫికేషన్ తదుపరి లబ్ధిదారులకు రాజీవ్ యువవికాసం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూలు ఈనెల 17 వరకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి భయాందోళనలో రైతులు





**లింగాల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిలుగుపల్లి శివారులో చిరుత సంచరించి లేగదూడ (ఆవు దూడ)పై దాడి చేసి చంపిన సంఘటన మంగళవారం భయందోళనకు గురి చేసింది. బాధిత రైతు మన్నూరు సైదులు తెలిపిన వివరాల ప్రకారం జిలుగుపల్లి గ్రామ సమీపంలో తన వ్యవసాయ పోలంలో తనకున్న పశువులతో పాటు లేగదూడ అక్కడే ఉంచి సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చినట్లు తెలిపారు. పశువుల మేపేందుకు మంగళవారం ఉదయం పోలానికి వెళ్లి చూడగా లేగదూడ కనిపించలేదు. దాంతో పరిసర ప్రాంతాలను గాలించగా కొంత దూరంలో లేగ దూడ మృతి చెంది ఉన్నది. ఘటన స్థలానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింహ సాగర్ వెళ్లి పరిశీలించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా బిట్ ఆఫీసర్ ఖాదర్ పాషా ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. నేలపైగల కాళ్ల గుర్తుల ఆనవాలను పరిశీలించి చిరుత పులిగా నిర్ధారించారు. అటవీ ప్రాంతంలో వేసవిలో వన్యమృగాలకు ఆహారం,నీరు దొరకడం కష్టంగా ఉంటుందని అన్నారు. ఈ సమయంలో వన్యమృగాలు గ్రామాల వైపు వచ్చే అవకాశాలు ఉంటాయని కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్, చెన్నంపల్లి, ఎర్రపెంట, పద్మన్నపల్లి, పాతదారారం, క్యాంపు రాయవరం, రాయవరం తదితర గ్రామాలు అటవీ ప్రాంతానికి అనుసరించుకొని ఉన్నాయని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులు, మేకలు, గొర్రెల మందలను అటవీ ప్రాంతానికి మేత కోసం తీసుకెళ్లకపోవడం మంచిదని అన్నారు.

## మురళి నాయక్ సేవలు వెలకట్టలేనిది.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్,సేవ్య నాయక్ తాండలో,ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో పాక్ సైన్యంతో పోరాడి వీర మరణం పొందారు.లంబాడీల ఐక్యవేదిక మండల నాయకులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో యువకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.

## మే 20 జరిగే సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల




**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు, మండల నాయకులు కేసుముల్ల సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఏర్పాటు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి, దాసల్లపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, బీసీ కమిటీలు, ఎస్సీ కమిటీలు, యూత్ కమిటీలు మహిళా కమిటీలు, వేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో కమిటీలు సమర్థవంతంగా పనిచేసే గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిళ్లపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నర్సింహారావు, పాలకమండలి సభ్యులు చలమాల గణేష్ గౌడ్, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, గంగుల నర్సింహారెడ్డి, విజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడు, సైదులు వెంకటేష్, సుదర్శన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు,మండల కేంద్రానికి చెందిన ద్యావని నీలకంఠ,మ్యాదరి రాఘవేందర్ కారుకొండ నవీన్,రామ్ సింగ్ తండాకు చెందిన కేతావత్ ప్రకాష్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ పేదలకు అండగా సీఎం సహాయక నిధి ఎంతగానో తోడ్పడుతుందని,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్,నాయకులు బంక వెంకటయ్య,కొట్ల రాజేష్,శ్రీహరి,బంక ఆంజనేయులు,మరికంటి నరసింహులు, అంబదాస్, భాస్కర్ నాయక్, ద్యావని ఆనంద్,గున్నాల మణికంఠ,గోపాల్ యాదవ్, తిమ్మాయపల్లి రమేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని చంపిన తనయుడు



నవాబుపేట్ మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఎరుకలి బుచ్చయ్య(55)ను అతడి సొంత కుమారుడు ఎరుకలి యాదయ్య సోమవారం సాయంత్రం గొడ్డలితో నరికి చంపినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ విక్రమ్ కథనం మేరకు.మండల కేంద్రానికి చెందిన ఎరుకలి యాదయ్యకు 3నెలల క్రితం మహబూబ్ నగర్ కు సమీపంలోని పాలకొండ గ్రామానికి చెందిన అమ్మాయితో ప్రేమ వివాహమైంది.పెద్దలు కుదుర్చిన వివాహం కాకపోవడంతో బుచ్చయ్య.. కోడలిని తరచూ సూటి పోటి మాటలతో వేధించేవాడని, సోమవారం సాయంత్రం కూడా బుచ్చయ్య కోడలిని తిట్టడంతో ఆగ్రహానికి గురైన యాదయ్య గొడ్డలితో తండ్రిని తల్లి ముందే దారుణంగా నరికి హత్య చేశాడు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు,ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చైర్ పర్సన్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగి బాల్ నగర్ చెన్నకేశవులు కుటుంబాన్ని పురపాలక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,కమిషనర్ లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతుని కుటుంబ సభ్యులకు మున్సిపాలిటీ కార్యాలయం తరపున రూ. 30 వేలు చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అందజేశారు. కార్యాలయం కౌన్సిలర్ ఆలూరి శశికిరణ్,నాయకులు కోనేటి నరసింహులు, శివ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన చిన్నగల తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం కింద 5000 అందజేశారు ఈ కార్యక్రమంలో చెనగల వెంకటయ్య వెంకట రాములు లక్ష్మయ్య తాతలున్నారు.

## కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు...



**కోస్గి మేజర్ న్యూస్:** బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి పోలీసులు తెలిపారు. మంగళవారం కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు.బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటిని అరికట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. కార్యక్రమంలో కోస్గి పోలీసులు అంబయ్య గౌడ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతుకు పరిహారం అందజేత..



**కోస్గి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లోదిపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య అనే రైతు ఇటీవల విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు.సోమవారం విద్యుత్ శాఖ ఏఈ మొగులప్ప,విద్యుత్ అధికారులు మృతుడి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ నుండి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన బొడిగెల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో ఎస్సీ కమీషన్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మంగళవారం బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ కలిశారు.ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ కేసుల్లో పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు.ఈ సమావేశంలో బీఎస్పీ నారాయణ పేట సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,బీఎస్పీ కోయిల్కొండ మండల అధ్యక్షులు గడ్డం హన్మంతు,బీఎస్పీ నాయకులు రమేష్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల పై జడ్పీ సీఈఓ విచారణ



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గల అక్రమ నిర్మాణాల పై జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఎంబి చర్చి పక్కన నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించడంతో పాటు కావేరమ్మ పేట కు వెళ్ళే రహదారిలో నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను పరిశీలించారు. కాగా రోడ్డు పై నిర్మించిన మూడు అంతస్తుల భవన నిర్మాణం పై స్థానికులు పిర్యాదులు చేయగా సెల్లార్ నిర్మాణం, రోడ్డు సమీపంలో గల కాలువ పై మెట్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం కావేరమ్మ పేట మలుపు దగ్గర ఉన్న నిర్మాణ దారులు మాట్లాడుతూ తాము జాతీయ రహదారి విస్తరణ లో ఇండ్లు కోల్పోయామని ఆ సమయంలో ప్రభుత్వం తమకు మరోచోట డబల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారని వాపోయారు. తమ పెద్దలు నిర్మించిన ఇండ్ల ను వారి గుర్తుగా అలాగే ఉంచుకోవడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నిర్మాణం తో పాటు కాలువ నిర్మాణం జరిగిన తరువాతే తాము తమ స్థలాల్లో షటర్లు వేసుకున్నామనీ వివరించారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణంలో తాము ఇండ్లు కోల్పోయామని తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, టీపీపీ ఓ మధు, కౌన్సిలర్లు శశి కిరణ్, కుమ్మరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

### - 3190 మంది విద్యార్థులు హాజరు



**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సులో ప్రవేశానికి తెలంగాణ సాంకేతిక విద్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ పాలీసెట్– 2025 ప్రవేశ పరీక్ష మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో 5 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాలిసెట్ పరీక్షకు మొత్తం 3381 విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా3190 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని మహబూబ్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్, మహబూబ్ నగర్ జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ జి. మోహన్ బాబు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకుని పరీక్షను విజయవంతంగా పూర్తి చేశారు.

## వనపర్తి జిల్లాలో రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలే అత్యంత కీలకం

## - డిఇఓ రమేష్ కుమార్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభావవంతమైన విద్యావ్యవస్థను,దాని అమలుకు అత్యంత ప్రభావవంతమైన మూలస్తంభం ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు సరైన నైపుణ్యాలు, వనరులతో సన్నద్ధమైనప్పుడే, తరగతి గది వాతావరణాన్ని సరిగ్గా ఏర్పాటు చేయడమే కాకుండా, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం బోధన పద్ధతులు కొనసాగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత ఉపాధ్యాయులకు ప్రారంభమైన మొదటి విడత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, మెళకువలను అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతో మేలు చేస్తుందని డిఈఓ పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభ మరింత మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత, పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టేలా సులభతరంగా ఆధునిక పద్ధతుల్లో బోధించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణ తరగతులు నేటి నుంచి ఈ నెల 31 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణా తరగతులు నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులు చర్చించి, అమలు చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల గణిత సామర్థ్యాల పెంపుపై గణిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. అనంతరం డీఈవో పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి రోజువారిగా నిర్వహిస్తున్న కార్యక్రమాల పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య , శిక్షణా కేంద్రం ఇన్చార్జి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, జిల్లాస్థాయి శిక్షణను అందించే ఆర్పిలు శ్రీకాంత్, శ్రీనివాసులు, హరికృష్ణ ప్రసాద్, జంగయ్య గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాగనూరు పెద్ద చెరువుకు మరమ్మతులు చేపట్టాలి

## - పాడైన తూములను రిపేరు చేయాలి - నీటిపారుదల శాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పెద్ద చెరువు మరమ్మత్తులు ఒండ్రు మట్టిని తీయాలని డి ఈ నీటిపారుదల శాఖ అధికారికి మాగనూరు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ చెరువు కింద దాదాపుగా 380 ఎకరాల ఆయకట్టు ఉందని సంవత్సరానికి రెండు పంటలు పండాల్సి ఉండగా ఒక పంట పండాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెరువుకి మూడు తుములు ఉండగా ఒక తూము నిరుపయోగంగా ఉంది. రెండు తూములు లీకేజ్ ల కారణంగా నీళ్లు వృధాగా పోతున్నాయి,అని రెండు సంవత్సరాల నుండి పుడిక తీయకపోవడం వలన నీళ్లు నిలువ ఉండడం లేదు, పూడిక తీయడానికి అనుమతులు ఇచ్చి తూముల రిపేరుకు మరమ్మతులకు సిసిల ఏర్పాటుకై తగిన బడ్జెట్ కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు నీటిపారుదల శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.

# నిర్వహణ లేక శిథిలమై పోతున్న... పశువుల నీటి తొట్లు

## -దాహంతో అల్లాడుతున్న పశువులు మూగ జీవాలు -నిరుపయోగంగా నీటి తొట్లు పట్టింపులేని అధికారులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఎండలు దంచి కొడుతున్నాయి... వేసవికాలంలో పశువులు, మేకలు, గొర్రెలు మూగజీవాలో దాహంతో అల్లాడుతున్నాయి. మూగజీవాల దాహం తీర్చడానికి గతంలో లక్షల రూపాయల వ్యవసాయంతో నిర్మించిన నీటి తొట్లు నిర్వహణ లోపంతో మండలంలోని పలు గ్రామాలలో నిరుపయోగంగా మారాయి, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో నీటి తొట్లను నిర్మించారు. మండలంలోని గ్రామాల్లో ఒక్కో గ్రామానికి రెండు మూడు నీటి తొట్లను ఏర్పాటు చేశారు. కేవలం రెండు మూడు గ్రామాల్లో మినహా మిగిలిన గ్రామాల్లో శిథిలవస్థకు చేరుకున్నాయి. కొన్ని గ్రామంలోని తొట్లలో పిచ్చి మొక్కలు చెట్లు దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో నీటితోట్ల జాడే లేదు. మండలంలోని అమరవాయి గ్రామంలో నీటి తొట్టి వృధాగా మారి కూలిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం సమీపించి నందున అధికారులు స్పందించి నీటి తొట్లను అందుబాటులోకి పశువులకు మూగజీవాలకు నీటి కొరత లేకుండా చూడాలని ఆయగ్రామ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలి : కలెక్టర్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాజనగరం వరి కొనుగోలు కేంద్రాన్ని, చిట్యాల వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును కలెక్టర్ ఆదర్శ సురభి సందర్శించారు. అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను దించుకొని వెంటనే తిరిగి పంపాలని మిల్లర్లను సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని మిల్లరును సూచించారు. వెంకటేశ్వర మిల్లు లో ధాన్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. రాజనగరం వరి కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన వడ్లను కలెక్టర్ పరిశీలించారు. తేమశాతం వచ్చిన వెంటనే వడ్లు తూకం వేసి మిల్లుకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757